# 10th meeting of the BIMSTEC Joint Working Group on Counter Terrorism and Transnational Crime (JWG-CTTC)

January 12, 2023

# ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాల (జేడబ్ల్యూజీ-సీటీటీసీ)పై బిమ్స్టెక్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ 10వ సమావేశం

జనవరి 12, 2023

ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాలపై బిమ్స్టెక్ (BIMSTEC) జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జేడబ్ల్యూజీ-సీటీటీసీ) 10వ సమావేశం 2023 జనవరి 12న న్యూఢిల్లీలో ప్రారంభమైంది. దీనికి భారత ప్రభుత్వం ఆతిథ్యం ఇస్తోంది. బిమ్స్టెక్‌లో సభ్యత్వం ఉన్న దేశాలు, అంటే బంగ్లాదేశ్, భూటాన్, భారత్, మయన్మార్, నేపాల్, శ్రీలంక మరియు థాయ్‌ల్యాండ్ నుంచి ప్రతినిధి బృందాలు ఈ సమావేశానికి హాజరయ్యాయి.

సమావేశ ప్రారంభ కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ (పశ్చిమ) శ్రీ సంజయ్ వర్మ ప్రారంభోపన్యాసం చేశారు. సామర్థ్యాల నిర్మాణం, సమాచార మార్పిడి, నిందితుల అప్పగింత, న్యాయ సహాయం వంటి అంశాల్లో సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడం ద్వారా ఉగ్రవాదం మరియు సీమాంతర నేరాల ముప్పును ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. భారత విదేశీ వ్యవహారాల శాఖలోని జాయింట్ సెక్రటరీ (ఉగ్రవాద నిరోధ విభాగం) శ్రీ మహావీర్ సింఘ్వి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బిమ్స్టెక్ ఫ్రేమ్‌వర్క్ కింద సెక్యూరిటీ పిల్లర్‌కు భారత్ సారథ్య దేశంగా వ్యవహరిస్తోంది. ఉగ్రవాద నిరోధం మరియు అంతర్జాతీయ నేరాలపై బిమ్స్టెక్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ (జేడబ్ల్యూజీ-సీటీటీసీ) వ్యవస్థ అయిన సెక్యూరిటీ పిల్లర్ అనేది (a) ఇంటెలిజెన్స్ షేరింగ్ (b) న్యాయపరమైన మరియు చట్టాల అమలు (c) తీవ్రవాద ధోరణులు మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడటం (d) యాంటీ-మనీ లాండరింగ్ మరియు ఆర్థిక ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడటం (e) మానవ అక్రమ రవాణా మరియు (f) నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలు మరియు ప్రీకర్సర్ రసాయనాలు అనే ఆరు సబ్-గ్రూపుల పనితీరును పర్యవేక్షిస్తుంది.

బిమ్స్‌టెక్ ప్రాంతంలో పెరుగుతున్న సాంప్రదాయేతర మరియు సాంప్రదాయ భద్రతా ముప్పులను సమావేశంలో చర్చించారు. ప్రాంతీయంగా ఉగ్రవాదం మరియు సీమాంతర నేరాలను ఎదుర్కొనే దిశగా సహాయ సహకారాలను పెంచుకునేందుకు అవసరమైన చర్యలపై చర్చించారు మరియు సిఫార్సులు చేశారు.

వివిధ సబ్-గ్రూప్‌ల సమావేశాలకు సంబంధించిన నివేదికలపై సమావేశంలో చర్చించి, ఆమోదించారు. అంతర్జాతీయ ఉగ్రవాదం, సీమాంతర సంఘటిత నేరాలు మరియు అక్రమ డ్రగ్ రవాణాను ఎదుర్కొనడంలో సహకారానికి సంబంధించిన బిమ్స్‌టెక్ తీర్మానంలోని వివిధ అంశాల అమలు గురించి కూడా ప్రతినిధులు చర్చించారు. సభ్య దేశాల ఆమోదంతో ఇది 2021 మార్చి 16న అమల్లోకి వచ్చింది.

బిమ్స్‌టెక్ దేశాలకు సంబంధించి సీటీటీసీ సహకారం, సమాచార మార్పిడి వ్యవస్థ, మరియు సామర్థ్యాల నిర్మాణం అంశాలపైనా సమావేశంలో చర్చించారు.

**న్యూఢిల్లీ**
**జనవరి 12, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.